# కధాకాశం

ఎల్.ఆర్.స్వామి

**ఎల్.ఆర్.స్వామి:** విశాఖలో నివాసం ఉంటున్న ఈ సృజనశీలి మంచి కవి, కథకుడు, అనువాదకుడు. మలయాళం తల్లి భాష. కానీ తెలుగు నేర్చుకుని తెలుగులోనే రచనలు చేయడానికి ఇష్టపడటం ఈ రచయిత ప్రత్యేకత. తెలుగు భాషా సాహిత్యాలపై ప్రేమ అనంతం. తెలుగు సాహిత్య రంగానికి అంకితమైన నిత్య కృషీవలుడు. పలు భాషలతో సంబంధం వున్న ఈ రచయిత తమిళం, మలయాళంలోంచి తెలుగులోకి అనేక అనువాదాలు చేశారు. అలాగే తెలుగులోని ఉత్తమ సాహిత్యాన్ని మలయాళంలోకి తీసుకెళుతున్నారు. కవిత్వం, గేయాలు, కథలు, నవలలు... ఈవిధంగా విభిన్న ప్రక్రియలకు సంబంధించిన రచనల అనువాదంలో నిష్ణాతులు. స్వయంగా కథా రచయిత. కథన కౌశలం తెలిసిన సృజనకారుడు. అయినప్పటికీ ఇతర భాషల్లోని మంచి పుస్తకాలని తెలుగు వారికి అందించాలన్న తపన వారిని అనువాదాల వైపు మొగ్గు చూపేలా చేసింది. తెలుగుభాషలోని నుడికారం, నానుడులు, జాతీయాలు, సామెతల గురించి మంచి అవగాహన వుంది. కథా రచనలో తెలుగు సామెతల్ని సందర్భోచితంగా ఉపయోగిస్తారు. తెలుగు వాతావరణం ఉట్టిపడేలా కథలకు కొత్త అందాల్ని తీర్చిదిద్దారు. కథా నిర్మాణంలోని పలు అంశాల పట్ల స్పష్టమైన అవగాహన ఉంది. క్లుప్తత, సంక్షిప్తత కథకు నిండుదనాన్ని ఏవిధంగా చేకూరుస్తాయో బాగా తెలుసు. చిన్న చిన్న కథలని ఆర్ద్రంగా చెప్పడం ద్వారా జీవన వాస్తవాల ఆవిష్కరణ ఎలా సాధ్యమో నిరూపించారు. ఇతివృత్తాల ఎంపికలోనూ, కథా నిర్వహణలోనూ సంయమనం చూపించారు. ఉద్వేగ పూరితంగా కాకుండా, నింపాదిగా కథ చెప్పడం ఈ రచయిత స్వభావం. ఈ కారణంగా కథనం పాఠకుని మనోవరణాన్ని ఆవరిస్తుంది. రచయిత సృజించిన పాత్రలు గుర్తుండిపోతాయి. తమ జీవితాలకీ, రచయిత సృష్టించిన సన్నివేశాలకు గల అంతస్సంబంధాన్ని చూసి విస్మయం చెందుతారు. తమలో తాము తార్కించుకుంటారు. బతుకు గమనాన్ని మార్చు కునేందుకు ఏం చేయాలో ఆలోచిస్తారు. ఈరకమైన ఆలోచనలు రచయిత కథన రీతికి బలాన్ని చేకూరుస్తాయి. మనుషుల్లో మానవీయ స్పర్శ చెరిగిపోకుండా కాపాడేందుకు తోడ్పడతాయి.

# రచయిత ఇతర రచనలు

**కథా సంపుటాలు :**

1. కథాస్వామ్యం (1992)
2. గోదావరి స్టేషన్ (2004)
3. సామెత కథలు మినీ కథలు (2005)
4. లోగుట్టు పెరుమాళ్ళకెరుక (2008)

**అనువాదాలు (తెలుగులోకి)**

1. మలయాళ జానపద గేయాలు
2. శరీరం ఒక నగరం (మలయాళ కవిత్వం)
3. ఆటవిక రాజ్యం (తమిళ కథలు)
4. కొండ దొరసాని (మలయాళ నవల)
5. కథాకేరళం (మలయాళ కథలు)
6. పాండవపురం (మలయాళ నవల)
7. ముద్రలు (మలయాళ నవల)
8. సూఫీ చెప్పిన కథ (మలయాళ నవల)
9. శ్రీనారాయణగురు
10. కొండ దొరసాని (మలయాళ నవల)

**మలయాళంలోకి**

1. కాలాన్ని నిద్రపోనివ్వను (డా. ఎన్. గోపి)
2. శిఖామణి కవిత్వం
3. గురజాడవారి కథలు
4. మహాకవి శ్రీశ్రీ (మోనోగ్రాఫ్)
5. కేతు విశ్వనాథరెడ్డి కథలు
6. ఆంధ్ర వాఙ్మయ చరిత్ర (దివాకర్ల వెంకటావధాని)
7. పి. విజయలక్ష్మి పండిట్ కవిత్వం
8. జయంతి పాపారావు కథలు

# కథాకాశం

(కథలు)

**ఎల్.ఆర్. స్వామి**

పాలపిట్ట బుక్స్
హైదరాబాద్

**KATHAKASHAM**

by **L.R.SWAMY**

Cell: 99490 75859

© : Author

First Edition : January 2013

For Copies : Palapitta Books
# 16-11-20/6/1/1
# 403, Vijayasai Residency
Saleem Nagar, Malakpet
Hyderabad - 500 036
PH: 040-2767 8430
palapittabooks@gmail.com

Printed at : Charita Impressions
Azamabad
Hyderabad - 500 020
Ph: 040-2767 8411

Price : ₹ **60**

# కాలంతోపాటు నిలిచే కథలు

"మంచి కథానిక అనేది ఊళ్ళోకొచ్చినప్పుడల్లా పలకరించే పాత స్నేహితుని వంటిది, తననుంచి విన్నందుకు మనం సంతోషపడతాము, మన పాతకాలపు ఆత్మీయతల నోసారి జ్ఞాపకం చేసుకుంటూ, భోజనానికి రమ్మని పిలుస్తాము" అన్నాడో కథల దివానా.

అసలు తమిళ, మలయాళ సమాజాలతో, భాషాకుటుంబాలతో తన బాల్యదశ, యవ్వనకాలపు సాన్నిహిత్యాలు కలిగున్న లక్ష్మణయ్యర్ రామస్వామి తెలుగు కథకుడు కావడమే ఒక ఆసక్తిదాయకమైన కథ. మూడు దక్షిణాది భాషలతో జీవన పరిచయం, సాహితీ బంధుత్వంగల రచయితలు దక్షిణాదిలోనే అతి తక్కువ మంది. ఈ అరుదైన మేళవింపు స్వామి కథల ప్రాధాన్యతను మరింత పెంచుతుంది.

2006 నుంచీ 2012 దాకా స్వామి రచించి ప్రచురించిన పదమూడు పెద్ద కథలు, మరో ఆరు మినీ కథలనొచ్చేమో, అవీ వెరసి పంధొమ్మిది కథల తాజా సంపుటి ఇది. రచయితగా స్వామి పరిణామక్రమాన్ని తెలియచేసే కథలివి. ఏ కథకుడి రచనయినా దేశ కాలాదులను చిత్రిస్తుంది కాబట్టి ఆ మేరకు 2006–2012 మధ్య వచ్చిన మార్పులు కూడా ఇతివృత్త పరిమితులకు లోబడి స్వామి ఈ కథల్లో చిత్రించారని గమనిస్తాము.

"బ్రివిటీ ఈజ్ ద సోల్ ఆఫ్ విట్" (క్లుప్తత ప్రసంగ చతురతకు ఆత్మ) అని షేక్స్‌పియర్ హామ్లెట్ నాటకం, రెండో రంగం, రెండో దృశ్యంలో పొలోనియస్ మాటలుగా అన్పిస్తాడు. దీన్నే 1889లో ఎ.పి. చెహోవ్ అనే ఆయనకు తాను రాసిన లేఖలో ప్రపంచ ప్రఖ్యాతుడయిన రష్యన్ కథారచయిత ఏంటన్ చెహోవ్ "క్లుప్తత ప్రతిభకు చెల్లెలు" (బ్రివిటీ ఈజ్ ద సిస్టర్ ఆఫ్ టాలెంట్) అని రాస్తాడు. కళ యొక్క ఆత్మగా, స్వామి కథల్లో ఈ క్లుప్తతను ఒక సహజ నియమంగా పాటించిన తీరు, రచయితకు కథారచనలో గల క్రమశిక్షణకు తెలియచేస్తుంది.

కథాస్వామ్యం (1992) గోదావరి స్టేషన్ (2004), అనే రెండు ప్రధాన సంపుటాలు వెలువరించిన రచయిత సామెత కథలు, మినీ కథలు కూడా ఒక సంపుటి ప్రచురించి వున్నారు. 'కథా కేరళం' పేరిట, మలయాళంలో తొలి కథతో మొదలుపెట్టి ఎంపిక చేసిన పదహారు కథలను తెలుగు పాఠక లోకానికి పరిచయం చేసారు. అక్కితం అచ్యుతన్

నంబూద్రి, కె. సచ్చిదానందన్, సేతు రచనలయిన కవితలు, నవలలు తన అనువాదంలో తెలుగువారికి అందించారు. గురజాడ రాసిన అయిదు కథలను మలయాళంలోకి తీసుకెళ్ళారు. ద్రావిడ విశ్వవిద్యాలయం త్వరలో తన ప్రచురణగా ఈ అనువాదాన్ని ప్రచురిస్తున్నది. తెలుగు కవులు ఆచార్య ఎన్.గోపి, ఆచార్య శిఖామణి తదితరుల కవితలను మలయాళంలోకి అనువదించారు. ఇవన్నీ చేస్తూనే తెలుగు పత్రికలలో తను రాసిన కథలను ప్రచురిస్తూ, తెలుగు సాహిత్యరంగంలో అరుదైన భాషా సామర్థ్యాలకు, అభివ్యక్తి విశాలత్వానికి ప్రతినిధిగా ఎదిగి, తన అనువాద కృషికి రాష్ట్రాంతర పురస్కారాలు పొందిన చురుకయిన క్రియాశీల రచయిత, అనువాదకులు అయిన స్వామి సాహిత్య అకాడెమీ కోసం సైతం కొన్ని అనువాదాలు చేసారు. ఇది ఆయన వర్తమాన కార్యక్షేత్ర వివరణయితే కథకుడిగా స్వామి గురించి ఒక అంచనాకు రావడం, ఈ సంపుటితో పాటుగా మూడు ప్రధాన కథా సంపుటాలు వెలువరించినాక ఇప్పుడొక సాహిత్యావసరం కూడా.

స్వామి కథలలో పాత్రలయిన వ్యక్తుల జీవితాలలో సంభవించబోయే మంచి లేదా చెడు పరిణామాలను ప్రకృతిలో శక్తుల విభిన్న దశలతో పోల్చి చెప్పడం, ముందస్తుగానే సూచించడమనేది, వారి మొదటి సంపుటి “కథా స్వామ్యం” నుండి ఒక రచనా శిల్పంగా వస్తూన్నది. తాను ఏ నగర జీవిత, పారిశ్రామిక నేపథ్యం నుండి వచ్చారో, ఎక్కడ తన జీవితకాలపు ఉద్యోగసేవలు చేసారో, ఆ మధ్యతరగతి వ్యక్తి దృష్టి నుంచి తనచుట్టూ వుండే సమాజంలో గల అనేక జీవన చిత్రాలను కథలుగా తీర్చిదిద్దారు.

పేదలు, ఫ్యాక్టరీ ఉద్యోగులు, యజమాన్య వాతావరణం, ఆందోళిత వ్యక్తులు కుటుంబ సంబంధాలు, చిత్రించే పరిధిలోనే తనకు గల జీవన పరిచయంలోంచి తన అక్షరాలను పేర్చుకున్న ప్రాక్టికల్ రచయిత స్వామి. వీటికి తోడు క్లుప్తత. కథకు ఎంచుకునే అంశంలో స్పష్టత. ఈ లక్షణాలన్నీ స్వామి కథలను పత్రికలకు దగ్గర చేసాయి. ఏ పాయింట్ చెప్పదల్చుకున్నారో, అది స్పష్టంగా నెరవేరడం మూలాన వారి కథలకు పాఠకులూ పెరిగారు. ముందరి కథా సంపుటాలయిన “కథా స్వామ్యం” “గోదావరి స్టేషన్”ల నుంచి కథలు ఇక్కడ ప్రత్యేకించి ఉదహరించను కానీ, వీరి పరిచయం పాఠకులకు ఈ రెండు సంపుటాల ద్వారా నగర జీవనాన్నెరిగిన రచయితగా లభ్యమవుతుంది.

ప్రస్తుత కథా సంపుటిలోని కథల్లో స్వామి కథా రచనా పరిణామక్రమం స్పష్టంగా కనిపిస్తుంది. “పేదల శక్తి సామర్థ్యాలను జాగృతం చేయనంత కాలమూ మనిషికి ముక్తి లేదు, ఎందుకంటే సంపన్నుల చేతిలోని శక్తి అన్ని హద్దులూ దాటిపోయింది. పేదల నిస్సహాయత ఇవాళ అవధుల్లేకుండా వుంది. అన్ని అవకాశాలూ, ప్రయోజనాలూ ఒకవేపునే పోగయి కుప్పలుగా పడివుండగా, మరోవేపున కేవలం నిస్సహాయత తప్ప ఇంకేమీ లేదు” అని 1905లో వేరొక సందర్భంలో విశ్వకవి రవీంద్రుడు అన్న మాటలు, శతాబ్దకాలం

దాటాక సైతం బాహ్యరూపాలు మారి మరింత ఆధునికమైనా, అంతస్సారంలో పేదల పట్ల చిన్నచూపూ, తమ అవసరాలకు వారిని ఉపయోగించుకుని తర్వాత తిరస్కరించే వివక్ష, భారతీయ సమాజపు ముఖ్యలక్షణంగానే వుండడం శోచనీయం. ఈ సామాజిక వికృతం పట్ల కథకుడిగా స్వామి దృష్టి సారించడం ఈ కథల్లో చూస్తాము.

1994లో స్వామి రాసిన కథ 'అరణ్యరోదనం'లోనే ఈ అభివృద్ధి ఆధారిత నిర్వాసితుల గోడు వినిపిస్తుంది. ఎన్విరాన్‌మెంటల్ ఎండ్ డెవలప్‌మెంట్ ఇండ్యూస్డ్ డిస్‌ప్లేస్‌మెంట్ పేరిట భారతదేశంలో తమతమ గ్రామాలు, గిరిసీమలు, అడవులు మొదలగు ప్రకృతి సీమలనుంచి తొలగింపబడి తాము వందల ఏళ్ళుగా జీవిస్తున్న ప్రదేశాలలో నిలవనీడ కోల్పోయిన వారు, ఆనకట్టల నిర్మాణాలవల్ల ఇరవై రెండు మిలియన్లు, గనులు ఏర్పాటువల్ల మూడు మిలియన్లు, పారిశ్రామిక అభివృద్ధివల్ల నాలుగు మిలియన్లు పైగా వున్నారని గణాంకాలు తెలుపుతున్నాయి. వీరిలో అటువంటి ఒక కుటుంబం కథే 'అరణ్యరోదనం'. ఈ కథలో ముఖ్యంగా ఏ పారిశ్రామిక యుగపు ఇనుప అడుగుల్ని కథకుడు దర్శించారో, వాటి గురించిన ఇతరేతర చిత్రణలు ప్రస్తుత కథా సంపుటిలో చూస్తాము.

ముఖ్యంగా వ్యవస్థకు గల వర్గ స్వభావాన్ని, మర్రిచెట్టు నీడలాంటి వాణిజ్య సామ్రాజ్యాల ఛాయలో మరే మొక్కా మొలవడానికి అవకాశంలేని, లాభం అనే ఏకధృవ వ్యవస్థ, అయితే వ్యాపారంగానో, లేకపోతే రాజ్యంగానో ఎలా సన్నకారు బతుకుల పట్ల విధ్వంసకర ఆసక్తి మాత్రమే కలిగివుంటుందో 'స్వామి' తన 'నిద్రరాని రాత్రి' కథలో చెప్పారు. కథల మాస్టారయిన డా.కాళీపట్నం రామారావు, స్వయంగా ఫోన్‌చేసి, నేనింత వరకు చదివిన మీ కథల్లో కెల్లా మంచి కథ అని అభినందించిన కథ ఇది.

క్లుప్తంగా, సూటిగా, నో నాన్సెన్స్ ధోరణిలో వ్యాపారవేత్తల ఆలోచనలెలా వుంటాయో చెప్పిన ఈ కథను సూచనా మాత్రంగా అయినా సరే ఇక్కడ నేను వివరించి, మీలో ఆ కథ పట్ల గల ఆసక్తిని పలుచబరిచే ప్రయత్నం చేయనుగానీ ఒక్క విషయం చెప్తాను, చదివిన రాత్రే ఆ కథను ఆంగ్లానువాదం చేసేంతగా ఆ కథ నన్ను ఆకట్టుకుంది. మీరు చదివాక ఈ కథను, రచయితను చాలా కాలం గుర్తుంచుకుంటారనేది నా విశ్వాసం.

పారిశ్రామికీకరణకు మానవీయ వదనం వుండాలనేది, ఒకనాటి పంచవర్ష ప్రణాళికల కాలపు సమాజ సంస్కారం. అందుకే పరిశ్రమలను ఆధునిక దేవాలయం అనగలిగారు పండిత జవహర్‌లాల్ నెహ్రూ. పారిశ్రామికీకరణలో అంకితమైన ప్రయోజన భాగస్వాములు (స్టేక్ హోల్డర్స్) ప్రజలే, అన్న ఒక సంకల్పం దశాబ్దాలు గడుస్తున్న కొద్దీ మరింత బలపడాల్సింది పోయి, తీవ్రంగా బలహీన పడ్డమే ఇవాళ్టి ప్రపంచ విషాదం. అందుకు భారతదేశమూ మినహాయింపు కాదు. పారిశ్రామిక యుగపు స్వదేశీ పరిణామ

దశలను బలంగా చెప్పిన కథలు తక్కువ. పదుల ఏళ్ళు పట్టిన ఈ పరిణామాలను స్వామి భావగర్భితంగా 'దొర' అన్న కథలో చెప్పారు. అందులో రచయిత కూడా దాదాపు మూడు దశాబ్దాలకు పైబడి పరిశ్రమల్లో పనిచేసిన విస్తార అనుభవం వల్ల కొంత ఆత్మకథాత్మక అంశమూ సహజంగానే రచనలో ప్రతిఫలిస్తుందేమో, ఈ కథ మనదేశ పారిశ్రామిక పురోగతిపై నిశిత వ్యాఖ్యగా రూపు దిద్దుకుంది. ఇండియన్ ఇండస్ట్రియలైజేషన్ గురించి కథల సంకలనం వస్తే అందులో స్థానం పొందగల, దశాబ్దాల పరిణామానికి ప్రాతినిధ్య రచనగా నిలువగల విలువైన కథ. ఇదీ ఆంగ్లానువాదంలో సిద్ధంగానే వుంది.

దొర పాత్ర కథలో మొత్తంగా పరోక్షంగానే ప్రస్తావితమవుతూ, పరిశ్రమలు ఏర్పాటు చేసేవారి కుండాల్సిన అన్నిట్నీ కలగలువుకోవాల్సిన ఇన్‌క్లూసివ్ దృష్టి ఎలా మేలయిన పరిణామాలకు అలనాడు దారి తీసేదో, తన అనుభవం లోంచీ, రచనా శిల్పంలోంచి వివరిస్తారు రచయిత.

అలానే 'షకీల' అనే పేరు ఇతరత్రా కారణాల వలన జనాల్లో బాగా పాపులర్ అయిన పేరయినా, కథకుడిగా స్వామి సంస్కారం స్పష్టమే. తాము పెరిగిన పరిసరాలే ఏ వ్యక్తులనయినా కొన్ని విశ్వాసాలను, జీవనపద్ధతులను అలవాటుగా ఆచరించేలా మలుస్తా యని. షకీల తెలుగు లోగిళ్ళలో పెరిగిన అమ్మాయి. పనిచేసుకు బతికే పేదపిల్ల. ఆ పాత్ర చైతన్యపరిధి నించే కథను చెప్పగల నియంత్రణను స్వామి ఈ కథలో పాటించారు. స్థితిమంతుడు కాకపోయినా, యువకుడైన కబీరు ఆమె భర్త, వర్తమానంలో బతికే యువకుడిలా, ఆమె అలవాట్లను గౌరవిస్తూ, తమకి ప్రతిఘటన వుండని ప్రాంతాలలోనే నివసిద్దామని నిశ్చయించుకుంటారు. మతం గీసే హద్దుల్లోనే పరమాత్మ కానీ, ఆ పరమాత్మను నిజంగా ధ్యానించే వారు కూడా ఇమడరని చిన్న కథలో తెలిపిన తీరు, మరో స్వామి మార్కు కథను పాఠకులకు పరిచయం చేస్తుంది.

రామాయణ కావ్యం ఆరంభమవడానికి ఆది హేతువుగా బోయవాడు పక్షుల జంటలో ఒకదాన్ని నేల కూల్చడం నుంచి వచ్చిన ధర్మాగ్రహ రసావేశం, ఒక మనోహర కావ్యాన్ని అందించింది. అది ఆగ్నేయాసియా అంతటా ఇవాళ సుప్రసిద్ధం. కొద్దిపాటి జాతీయమైన తేడాలతో సాహిత్యంలో బహుధా ప్రాచుర్యంలో వున్న ఈ కథను, స్వామి "నేటి క్రౌంచ ద్వంద్వం" అంటూ, ఒక పేజీ కథగా చెప్పిన తీరు విశేషమైనది. ఇంద్రజాలిక వాస్తవికత కలగలసిన శైలిలో, ఇదొక అద్దం నేటి జీవితానికి.

శీర్షికలతోనే కథల మలుపుల్ని సూచించగల కౌశలం స్వామిది. "పడమటి గుమ్మం" కథ చదివితే ఈ మాటల విపులార్థం మీరు తెల్సుకుంటారు. అమెరికా నుంచి ముందు పలకరింపులు, సుదీర్ఘంగా ఫోన్ సంభాషణలు రాన్రానూ తగ్గిపోయి అంతిమంగా, నాన్నమ్మ కు ఎస్.ఎమ్.ఎస్‌గా మనవడు పంపే మూగ అక్షరాలు అందుకునే ఒక "మాటల్లేని

వేళ" కు గురయిన వృద్ధ మాతృమూర్తి ఏమనుకుంటుందో తన గురించి, తెల్సుకోవాలంటే 'కరివేపాకు' కథ చదవాలి మరి.

రంగనాథుడ్ని తులసిమాలల్తో అర్చిస్తారు. వారి నివాసం శ్రీరంగం. అంటే లక్ష్మి హృదయాంతరంగం. మరి పారిశ్రామిక విష్ణువుకు స్వేదమాలలర్పిస్తాము, సరే ఎక్కడ నేర్చుకున్న జ్ఞానాన్ని, నైపుణ్యాన్ని అక్కడే పంచేసి వెళ్ళిపోవడం కన్న మంచికోరే మనిషికి కావాల్సిందేముంటుంది? అవటానికి పెద్ద ఫాక్టరీలో ముఖ్య కార్యనిర్వహణాధికారిగా పనిచేసిన వరదాచారి వుండేది ఒక ఇరుకుగదిలో! రిటైరయ్యాక అతనితో అవసరం పడిన యజమాన్యం ఒక ముఖ్యయంత్రం మరమ్మతుకై తమ యువ ఇంజనీరును అతని వద్దకు పంపుతుంది. ఈ పారిశ్రామిక శ్రీరంగనాథుడైన వరదాచారికీ, యువ ఇంజనీరుకు మధ్య నడిచిందే ఈ తులసిమాల కథ.

ఆన్ రాండ్ 'అట్లాస్ ష్రగ్గడ్'లో "జాన్ గాల్ట్" అనే పాత్ర వస్తుంది పారిశ్రామిక యుగపు డాబుసరితనంతో విసుగెత్తి, వెళ్ళిపోయి, ఎక్కడో కొండల మధ్య ఒక టీ కొట్టు లాంటిది నడుపుకుంటూ, దాదాపు మూడువందల పైచిలుకు పేజీల నవల పూర్తయ్యాక జాన్ గాల్ట్ నవలా ప్రవేశం చేస్తాడు. పారిశ్రామిక యుగావతరంలో సాహిత్యపు విలువల దృక్కోణం, వ్యక్తుల నీతులు, నియమాలు ప్రాముఖ్యత, ఇవన్నీ ఆన్ రాండ్ రచనల్లో కన్పిస్తాయి.

యువ ఇంజనీరు, వరదాచారిల ఇంటరాక్షన్ కూడా ఇవాల్టి పారిశ్రామిక వాతా వరణంలో లోపించిన సమిష్టి దృక్పథాన్ని ఎత్తి చూపుతుంది. ఒంటెత్తు పోకడల పరిశ్రమలు ప్రభుత్వరంగంలో వున్నప్పుడు, కొంత జవాబుదారీతనం వుండేదేమో, ప్రస్తుత ప్రైవేటీకరణ యొక్క పూడ్చలేని నష్టాలు సైతం స్వామి కథల్లో ప్రస్తావించారు.

అయితే పాఠకులుగా మనమూ ఎరుగుదుం. కొంతకాలం గడిచిపోయాక ఏ కథ కూడా మునుపట్లాగే అన్పించదు, లేదూ ఆ కథని చదివే మనం మునుపెలా ఆ కథను అర్థం చేసుకున్నామో, ఆ పద్ధతుల నుంచి మారిపోయి వుంటాము. కాలదోషం పట్టని కథలంటూ వుండవు. అయితే కాలదోష ప్రభావం నుంచి కథల్ని కాపాడగలిగేవి ఆయా కథల్లో ప్రతిపాదితమైన శాశ్వత విలువలే. ఈ విలువలూ రూపాయి విలువలా అత్యవసరం గా మారిపోవచ్చు, కానీ వీటి అంతస్సారమెపుడయితే మానవ ప్రగతి కేంద్రంగా వుంటుందో అపుడు కథలు కాలంలో నిలుస్తాయి.

దక్షిణ భారతీయ బహుభాషా దక్షత గల స్వామి కథలు గుమ్మం దాకా తీసుకువచ్చేను. ఇంకా ఆలస్యమెందుకు? పరస్పరం పరిచయం చేసుకుని కథా కరచాలనం చేయండి.

**– రామతీర్థ**

# కథానుక్రమం


1. నిద్రరాని రాత్రి ........................................................ 13
2. పడమటి గుమ్మం ........................................................ 18
3. దొర.......... ........................................................ 23
4. షకీల ... ........................................................ 31
5. కుక్కకాటు... ........................................................ 38
6. తల్లిచీర.. ........................................................ 45
7. నిమజ్జనం ........................................................ 50
8. వారసుడు ........................................................ 57
9. బంధం. ........................................................ 65
10. బతుకులో వెన్నెల ........................................................ 71
11. స్వధర్మం ........................................................ 75
12. మాట్లాడేబొమ్మ ........................................................ 85
13. నేటి క్రౌంచ ద్వంద్వం ........................................................ 91
14. వల..... ........................................................ 93
15. కరివేపాకు ........................................................ 95
16. ... ఎలుకకి ప్రాణసంకటం ........................................................ 97
17. మీ కోసమే ........................................................ 99
18. ముసలయ్య ........................................................ 103
19. తులసిమాల ........................................................ 106

# నిద్రరాని రాత్రి

అర్ధరాత్రి దాటింది అయినా నాకు నిద్ర పట్టలేదు. ఆ గది నాకు అలవాటైనదే. కొన్ని పరిశ్రమలకు, వ్యాపార సంస్థలకు అధిపతి కావడం వల్ల ఎన్నో సమస్యల్లో మునిగి తేలుతూ రోజులు గడిపే నేను, నాలుగు రోజులు ప్రశాంతంగా గడపడం కోసం అప్పుడప్పుడు, ఆ ఊరు వెళ్తూ ఉంటాను. వెళ్లినప్పుడల్లా ఆ గదిలోనే ఉంటాను.

గదిలో 'ఏ.సి'. బాగానే పని చేస్తోంది. గది చల్లగానే ఉంది. పడుకునే ముందు అలవాటుగా పుచ్చుకునే మోతాదు 'వైను' పుచ్చుకున్నాను. నిద్రమాత్రలు కూడా వేసుకోవడమైంది.

ఇంటి నుండి రావలసిన ఫోనులు వచ్చేశాయి. అందరూ బాగానే ఉన్నారు. నా ఆధీనంలో వుండే పరిశ్రమల నుండి, వ్యాపార సంస్థల నుండి ప్రతి రాత్రీ అందవలసిన నివేదికలు కూడా అందాయి. ఎక్కడా ఏ సమస్యా లేదు.

అయినా నిద్ర రావడంలేదు.

మనసులో ఏదో అలజడి... ఆందోళన...

మంచం మీద లేచికూర్చున్నాను. గది అంతా ఒకసారి కలియచూశాను. మసక వెలుతురు నిండిన గది, కారణం తెలియని ఆందోళనకు గురైన నా మనసులా తోచింది.

లేచి, కాసేపు గదిలో అటూ, ఇటూ నడిచాను. కిటికీ వద్దకు వెళ్లి కిటికీ తెర కొద్దిగా తొలగించి చూశాను.

అర్ధరాత్రి దాటినా, జనంతో, వాహనాలతో కళకళలాడుతోంది రోడ్డు. 'బార్లు' రెస్టారెంటులు ఇంకా తెరిచి ఉన్నాయి. డబ్బు వాత తగిలిన మనుషులు నిప్పు తొక్కిన కోతుల్లా చిందులు వేస్తున్నారు. ఆశ్చర్యంగా చూస్తూ నించున్నాను. పూర్వం ఆ ఊరి రోడ్లు ఇంత రద్దీగా ఉండేవి కావు. చీకటి పడగానే రోడ్లు నిర్మానుష్యంగా మారేవి. గత

రెండేళ్లుగానే ఈ మార్పు.

అవును మరి; జేబుల్లో డబ్బులాడుతున్నాయి కదా! జేబులోని డబ్బు ఖర్చు చేసేంత వరకు మనిషికి నిద్ర పట్టదు కదా! డబ్బు ఆర్జించడానికి, ఆర్జించిన డబ్బు ఖర్చు చేయడానికి తీసే పరుగేగా సగటు మనిషి జీవితం!

చూస్తూ నిలబడలేకపోయాను. ఎందుకో మనసు అస్వస్థంగా ఉంది. కిటికి తెరవేసి, కాలు కాలిన పిల్లిలా, గదిలో అటూ, ఇటూ తిరిగాను.

రాత్రి జరిగిన పార్టీలో కూడా మామూలుగా, నా సహజ ధోరణిలో గడపలేక పోయాను. కోట్ల ఆదాయం కలిగినవాడ్ని. ఏ ఊరు వెళ్ళినా, కొందరు మిత్రులు చిన్న తరహా వ్యాపారవేత్తలూ, పారిశ్రామిక వేత్తలు కలుస్తారు. పార్టీలంటూ తనను పొగుడుతూ, అర్ధరాత్రి దాకా భజన చేస్తారు. పార్టీ పేరుతో పొగడ్తల్లో ముంచేస్తే, ప్రసన్న వదనుడై సహాయం అందిస్తానని అనుకుంటారు, పాపం అమాయకులు! నావద్ద నుండి సహాయం అందడం వైశాఖంలో వాన కురవడం కన్నా కష్టమని వాళ్లకు తెలియదు కదా!

సాధారణంగా పార్టీలో బాగానే మాట్లాడుతాను. ఛలోక్తులు కురిపిస్తాను. ప్రతి ఒక్కరినీ పలకరిస్తాను. ఎదుటి వాడి వ్యాపార రహస్యాలు తెలుసుకుంటాను. రెట్టింపు లాభాలు రావాలంటే ఎక్కడ పెట్టుబడి పెట్టాలో పసికడతాను. మర్రి చెట్టు క్రింద మొక్కలా, నా మిత్రమండలిలోని ఎవ్వరూ ఎదగరు; ఎదగకూడదు కూడా–

గది మూలలో వుండి ఫ్రిజ్ తలుపు తెరచి 'వైన్' సీసా అందుకున్నాను. గ్లాసులోకి వైను పోసుకున్నాను. ఆ రోజు తీసుకోవలసిన మోతాదు అప్పటికే తీసుకొని వున్నా, అలవాటుకు విరుద్ధంగా గ్లాసు అందుకున్నాను. మెల్లమెల్లగా 'వైన్' చుక్కలు చప్పరిస్తూ వుంటే ఆ రోజు జరిగినదంతా ఒక 'సినిమా రీల్'లా మనసులో కదిలింది.

అవునవును! నాకు హఠాత్తుగా గుర్తుకొచ్చింది మధ్యాహ్నం భోజనానికి వెళ్లినప్పుడే అది జరిగింది. ఈ ఆందోళన మొదలైంది. సాధారణంగా రెస్టారెంటుకు వెళ్ళను కానీ ఆరోజు ఎందుకో మనుషుల ముఖాలు చూడాలని అనిపించింది; రెస్టారెంటుకు వెళ్లాను.

రెస్టారెంటు నిండా జనం– పంచనక్షత్ర హోటల్లోని రెస్టారెంటు కూడా ఇంత రద్దీగా ఉంటుందని అనుకోలేదు. వెంటనే మా మేనేజరు మాట గుర్తు వచ్చింది.

"ఇప్పుడు పూర్వంలా కాదు, సర్. జనం చేతుల్లో డబ్బులాడుతున్నాయి. తమ చిన్నప్పటిలా, ఈ కాలం కుర్రవాళ్లు పొదుపు చేయరండి. చేతిలో ఇలా డబ్బు పడితే అలా ఖర్చు చేస్తారండి. అందువల్ల వాళ్ల చేతిలో పడిన డబ్బు వెంటనే లాగేసుకోవాలి. అందుకే అందుకు పనికి వచ్చే వ్యాపారాలు కూడా మొదలుపెట్టాలి. ఆ విషయం మీకు బాగా తెలుసు, అయినా ఒకసారి..."

నిజమే! ఆరునెలల క్రితం కన్నా ఎక్కువ ఇప్పుడు డబ్బు ప్రవహిస్తోంది. ఆ మాట హోటల్ మేనేజర్ కూడా ఒప్పుకున్నాడు. "మీకు తెలుసుగా ఆరేళ్ళైంది హోటల్ కట్టి. ఇప్పుడిప్పుడే పికప్ అవుతోంది"

"అలాగా! అయితే ఇప్పుడు హోటల్ బిజినెస్ బాగుందన్న మాట" నర్మగర్భంగా అడిగాను.

"బాబు బాబు.. తమరు మా పొట్ట కొట్టేయకండి ఈ హోటల్ బిజినెస్ మాకు వదలండి సార్".

ముందుకు నడిచాను. రెస్టారెంటులో కూర్చుని వుండే సూటు బూటూ ధరించిన వారు నన్ను వింతగా చూశారు. బహుశా నేను ధరించిన ముతక పంచా, లాల్చీ కాళ్ళకు వేసుకున్న 'కిర్‌కిర్'మని సవ్వడి చేసే కిర్రు చెప్పులు దానికి కారణం కావచ్చు.

భోజనం 'ఆర్డర్' చేసి ఏదో ఆలోచిస్తూ కూర్చున్నాను.

"నమస్కారం సర్"

ఉలిక్కి పడ్డాను. తలెత్తి చూశాను.

అంత ధైర్యంగా నన్ను పలకరించిన వాడెవడని ఆశ్చర్యబోయాను కూడా.

ఎదురుగా నిలబడి వున్నాడు ఒక యువకుడు.

"తమరు నన్ను గుర్తించినట్టు లేదు…"

'అవును' అన్నాడు.

"మాదీ తమ ఊరేనండి. నేను రామయ్య కొడకునండి. మా అయ్య, మీ దివాణం లోనే…"

ఏ రామయ్య? నాకు ఎవ్వరూ గుర్తురాలేదు.

నాన్నగారు ఉండేటప్పుడు ఊరులో వున్నవాళ్ళందరూ దివాణంలోనే ఏదోపని చేసేవారు. అప్పుడు ఊరు పట్నంగా ముస్తాబు కాలేదు కదా! ఇప్పుడైతే కొందరు నగరంలోనూ, పై ఊళ్లల్లోనూ పని చేస్తున్నారు. ఊర్లో కార్లు తిరుగుతున్నాయి. టి.వీలు, ఏ.సీలు… కొన్ని చిన్నతరహా పరిశ్రమలు… ఆ మార్పు ముందుగానే గమనించి టీ.వీలు, ఏ.సీలు. తయారుచేసే కర్మాగారాలు నెలకొల్పాను. అంతేకాదు అవి కొనడానికి కూడా అన్ని ఊళ్ళల్లోను ఏర్పాటు చేశాను. సగటు మనిషి చేతికి అందిన డబ్బు అక్కడ పెరగకుండా నా చేతిలో వచ్చి చేరాలనేది నా జీవితాశయం.

"నువ్వు… ఇక్కడ… ఏదైనా ఉద్యోగమా..?" కాసేపు పోయాక అడిగాను.

"కాదు సార్. ఊరు చూడడానికి వచ్చామండి. ఇదిగోనండి ఇది నా పెళ్ళాం" పక్కనే నిలబడిన యువతివైపు తిరిగి అన్నాడు. "ఇది మైసూరు, బెంగుళూరు తిప్పమని

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1655**

* * *